క్లుప్తంగా

పాఠశాల తనిఖీ



విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షిస్తున్న ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య

దొరవారిసత్రం: మండలంలోని సింగనాలత్తూరు పరిధిలోని ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈఓలు మునిశేఖర్, కృష్ణయ్య ఆకస్మింగా తనిఖీ చేశారు. జగనన్న గోరుముద్ద అమలు తీరును పరిశీలించారు. 3, 4 తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి చదువులు ఎలా సాగుతున్నాయన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని పలు రికార్డులను తనిఖీ చేశారు. వీరి వెంట హెచ్ఎం రవీంద్ర ఉన్నారు.

విరివిగా రుణాలు



ఉత్తర్వులు అందుకుంటున్న శోభారాణి

ఓజిలి: పీఏసీఎస్‌లో రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నామని కురుగొండ సహకార సంఘం అధ్యక్షురాలు శోభారాణి తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షురాలిగా శోభారాణి పదవీకాలం మరో ఆరునెలల పాటు పొడిగిస్తూ ప్రభుత్వం జారీ చేసింది. ఆ ఉత్తర్వులను సీఈఓ రవీంద్రయ్య బుధవారం ఆమెకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ నాలుగున్నరేళ్లలో రైతులకు రూ.17 కోట్ల రుణాలు ఇచ్చామన్నారు. రైతుల సంక్షేమం కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. తమకు సహకార సంఘంలో అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. హరనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మెరుగైన వైద్యసేవలు



మందుల కిట్ పంపిణీ చేసిన వైద్యులు

నాయుడుపేటటౌన్: రాష్ట్రంలోని ప్రజలకు ప్రైవేటు వైద్యశాలలకు దీటుగా ప్రభుత్వాస్పత్రుల్లో మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యాధికారి డాక్టర్ మోనిక అన్నారు. పట్టణంలోని తుమ్మూరు వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆవరణలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష-2 వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని కౌన్సిలర్ షేక్ షబ్బీర్, అధికారులతో కలసి ప్రారంభించారు. శిబిరంలో 392 మంది వైద్యపరీక్షలు చేయించుకుని, ఉచితంగా మందులు తీసుకున్నారు. వైద్యనిపుణులు డాక్టర్ రూప, సుబ్బారావు, మోనిక పాల్గొని, పరీక్షలు చేశారు.

మోసాలకు పాల్పడితే చర్యలు



తూకాలను పరిశీలిస్తున్న ఇన్‌స్పెక్టర్

నాయుడుపేటటౌన్: రైతులు వద్ద ధాన్యం కొనుగోలు చేసే వ్యాపారులు తూకాల్లో మోసాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తూనికలు కొలతల శాఖ గూడూరు డివిజన్ ఇన్‌స్పెక్టర్ కే మల్లేశ్వర్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని పుదూరు,పూడేరు తదితర ప్రాంతాల్లో ధాన్యం తూకాలను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పలు గ్రామాల్లో రెండు రోజులు నుంచి ధాన్యం తూకాలు వేస్తున్న వారి వద్దకు వెళ్లి పరిశీలించి, కొన్ని చోట్ల తూకాలు సక్రమంగా లేక పోవడంతో మోసాలకు పాల్పడిన వ్యాపారులకు అపరాధం విధించినట్లు తెలిపారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

దక్కిలి: మండలంలోని వడ్లమోపూరులో కరుణామయి చారిటబుల్ హాస్పిటల్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరంలో ఎముకలు, కీళ్లు, దంత, కళ్లు, చెవి, ముక్కు, గొంతు వ్యాధులకు పరీక్షలు చేసి, మందులు పంపిణీ చేశారు. 300 మందికి మందులు పంపిణీ చేసినట్లు ట్రస్టు ఎండీ విజయ్‌గోకుల్ తెలిపారు.

ముమ్మరంగా పూడికతీత పనులు

కోట: పెన్నక్క చెరువుకు నీరు వచ్చే కాలువ పూడిక తీత పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బుధవారం ఆ పనులను ఇరిగేషన్ శాఖ డీఈఈ చంద్రశేఖర్ పరిశీలించారు. మండలంలోని పెన్నక్కచెరువుకు స్వర్ణముఖి నుంచి నీరు వచ్చే కాలువ పూడికతీత పనులు చేపట్టాలని రైతులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో అధికారులు పూడికతీత పనులు ప్రారంభించారు.

కండలేరులో 10.668 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 10.668 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు జలాశయం ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగ కాలువకు 280 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, మొదటి బ్రాంచ్ కెనాల్‌కు 5, హైలెవల్ కాలువకు 101, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు వలంటీర్ల వందనం

సైదాపురం: ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో గురువారం వలంటీర్లుకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సుధాకర్ బుధవారం తెలిపారు. వలంటీరకు పురస్కారాలు అందించనున్నామని పేర్కొన్నారు.

ఉత్తమ సేవకులకు వందనం



తడ: అవార్డులందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే కిలివేటి



సూళ్లూరుపేట రూరల్: అవార్డులందుకున్న వలంటీర్లతో ఎమ్మెల్యే సంజీవయ్య

తడ: సంక్షేమ పథకాలను ప్రజల చేరువ చేస్తున్న ఉత్తమ సేవకులైన వలంటీర్లుకు వందనమని, వారు పేదల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోతారని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే కిలివేటి మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలను నిస్వార్థంగా ప్రజలకు చేరవేసేందుకు వచ్చిన సైనికులే వలంటీర్లు అన్నారు. ఇంట్లో నుంచి కదల లేని అవ్వాతాతలు, దివ్యాంగులకు ఇంటి వద్దనే పింఛన్లు అందించిన ఘనత దేశంలో మన వలంటీర్లకే దక్కుతుందన్నారు. అనంతరం సేవారత్న అవార్డుకు ఎంపికైన ఐదుగురు, సేవామిత్ర అవార్డుకు ఎంపికైన 228 మంది వలంటీర్లను ఎమ్మెల్యే సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీపీ కే రఘురెడ్డి, ఎంపీడీఓ ఆమోసుబాబు, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కే ఆర్ముగం, జేసీఎస్ మండల కన్వీనర్ ఆర్కే సుందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ వెంకటేష్, నాయకులు నాగరాజారెడ్డి, శశికుమార్, మునుస్వామిరెడ్డి, మునిరత్నంరెడ్డి, పరమశివంరెడ్డి, సుధాకర్, చిన్నప్పన్, మాధవి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులు

సూళ్లూరుపేట రూరల్: వలంటీర్లు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. బుధవారం సూళ్లూరుపేటలోని ఎస్‌కేఎస్ కల్యాణ మండపంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ఈ సందర్భంగా 211 మంది వంటీర్లకు అవార్డులు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థలను ప్రవేశపెట్టి, అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందజేస్తునట్లు తెలిపారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వలంటీర్ వ్యవస్థ రాష్ట్రంలోనే ఉందన్నారు. పక్కరాష్ట్రాలు కూడా జగనన్న ప్రవేశపెట్టి వలంటీర్ల వ్యవస్థ చూసి, మెచ్చుకుంటున్నారని చెప్పారు. చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ మాయ మాటలు చెప్పేందుకు వస్తున్నారన్నారు.

అభివృద్ధి జగనన్నతోనే సాధ్యం

రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డితోనే సాధ్యమని, అందుకే ఆయన్ని మళ్లీ సీఎం చేయాలని ఎమ్మెల్యే సంజీయ్య అన్నారు. మండలంలోని కోటపోలూరులోని రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, అలాగే రూ.3.5 లక్షలతో శ్మశానవాటికకు రోడ్డు, ప్రహరీ, ఆబాకలో రూ. 40 లక్షలతో నిర్మించిన సచివాలయాల భవనాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మేకపాటి గౌతంరెడ్డి చిత్ర పటం వద్ద నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనిల్ కుమార్‌రెడ్డి, ఎంపీడీఓ చంద్రమౌళి, రమేష్ రెడ్డి, జే వేణు, బీ మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్లందరూ వజ్రాలే



సేవారత్న అవార్డుకు ఎంపికైన వలంటీర్‌ను సత్కరిస్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

కలువాయి: వలంటీర్లు అందరూ వజ్రాల్లాంటివారేనని, సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ ప్రభుత్వాన్ని ప్రజల చెంతకు చేర్చింది వారేనని అందుకే ముందుగా వారికి సెల్యూట్ చేస్తున్నానని వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. కలువాయి ఉమామహేశ్వర కల్యాణ మండపంలో బుధవారం జరిగిన వలంటీర్లకు వందనం కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ సేవా వజ్ర అవార్డులకు ఎంపిక కానంతమాత్రాన ఎవరూ తక్కువ కాదని, వలంటీర్లు అందరూ వజ్రాల్లాంటి వారేనని చెప్పారు. వారు తమ విధినిర్వహణలో వంద శాతం విజయం సాధిస్తున్నారన్నారు. నేడు ప్రజల్లో నాయకులకంటే ఎక్కువ గుర్తింపు వలంటీర్లకే ఉందన్నారు. అవినీతికి తావులేకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలను పారదర్శకంగా అర్హులందరికీ అందేలా ప్రజల వద్దకు పాలనను తీసుకెళ్లే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేసిన వలంటీర్ వ్యవస్థ పూర్తిస్థాయిలో విజయవంతం అయిందన్నారు. వలంటీర్లు అందరూ జగనన్నకు సైనికులని కితాబిచ్చారు. అనంతరం సేవారత్న, సేవామిత్ర అవార్డులకు ఎంపికైన వలంటీర్లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, ఉపాధ్యక్షులు పి.పెంచలనరసారెడ్డి, డీ రమాదేవి, సొసైటీ చైర్మన్ సీ సుబ్బరామిరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ ఎంపీ కృష్ణారెడ్డి, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాపూరులో..

సేవాసారథులు వలంటీర్లు

రాపూరు: నిస్వార్థంగా సేవలు అందిస్తున్న వలంటీర్లు సేవా సారథులని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి అన్నారు. రాపూరు ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలంటీర్లు విశ్వసనీయతకు మారుపేరన్నారు. వైఎస్సార్ ప్రభుత్వంలో వరుసగా నాలుగోసారి వలంటీర్లను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం ఐదుగురికి సేవారత్న, 276 మందికి సేవామిత్ర అవార్డులిచ్చి, సత్కరించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బీ పట్టాభిరామిరెడ్డి, నాయకులు పీ మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ పీ దయాకర్ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వ్యవసాయ సలహామండలి చైర్మన్ రవీంద్రారెడ్డి, డాక్టర్ ఖాదర్‌బాషా, ఎంపీటీసీ సభ్యురాలు గౌరి, బుజ్జిరెడ్డి, సర్పంచ్ జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహుడి సేవలో మంత్రి కాకాణి, నేదురుమల్లి



పట్టువస్త్రాలు తీసుకువస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు: మండలంలోని పెంచలకోనలో ఉన్న పెనుశిల లక్ష్మీనరసింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజనేయస్వామివారిని బుధవారం రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు, వైఎస్సార్ సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. వీరికి ఆలయ డీసీ సాగర్‌బాబు పూర్ణకుంభ స్వాగతం పలికి మూడు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వేదపండితులు ఆశీర్వచనం పలికి, తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకు ముందు వారు లక్ష్మీనరసింహస్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు. వారి వెంట జేసీఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రవీంద్రారెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, కలువాయి జెడ్పీటీసీ సభ్యుడు అనిల్‌కుమార్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శివకుమార్‌రెడ్డి, లీలామోహన్‌రెడ్డి, రమణారెడ్డి, మురళీమోహన్‌రెడ్డి, రమేష్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి దంపతులు, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని ఆశీర్వదిస్తున్న వేదపండితులు

ఎమ్మెల్యే పరామర్శ

దొరవారిసత్రం: నెలబల్లి గ్రామానికి చెందిన ఎస్ రాధారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే సంజీవయ్య పరామర్శించారు. రాధారెడ్డి (80) అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంజీవయ్య ఆ గ్రామానికి వెళ్లి రాధారెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ డీ గోపాల్‌రెడ్డి సురేష్‌రెడ్డి ఉన్నారు.

వెంకటగిరిలో మిస్ ఇండియా సందడి



వెంకటగిరిరూరల్: మిస్ ఇండియా - 2023 భావన చింతం బుధవారం వెంకటగిరిలో సందడి చేశారు. ఆమె వెంకటగిరిలో ఓ ప్రైవేటు కార్యక్రమానికి హాజరైన విషయం తెలుసుకున్న అభిమానులు అధిక సంఖ్యలో ఆమె పరిచయం, ఫొటోలు, సెల్ఫీలు కోసం ఎగడబడ్డారు. దీంతో కొంతసేపు మిస్ ఇండియా అభిమానులతో సందడి చేశారు.

మౌలిక వసతుల కల్పనకు చర్యలు

వెంకటగిరిరూరల్: పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ సాంబశివరావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఎన్నికల నియమావళిపై రాజకీయ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎన్నికలకు సంబంధించి పోలింగ్ బూత్‌ల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబిత సవరణలు ఉంటే సరి చేసుకోవాలని సూచించారు.

రిజిస్ట్రేషన్లు 73 శాతం పూర్తి

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీలో జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు 73 శాతం పూర్తి అయ్యాయని మున్సిపల్ కమిషనర్ జనార్దన్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటీలోని అయ్యప్పరెడ్డిపాళెం, బిరదవాడ, శ్రీనివాసపురం, పుదూరులోని జగనన్న కాలనీల్లో మొత్తం 1,649 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేయగా, ఇందులో ఇప్పటి వరకు 1,273 మందికి ప్రభుత్వమే స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిందన్నారు. మిగిలిన వారికి కూడ త్వరిగతిన రిజిస్ట్రేషన్లు పూర్తి చేస్తామని కమిషనర్ తెలిపారు.

వలంటీర్లు సమాజ ప్రయోజకులు



సేవావజ్ర అవార్డుతో వలంటీర్‌ను సత్కరిస్తున్న మేరిగ మురళీధర్

గూడూరురూరల్: వలంటీర్లు సమాజ ప్రయోజకులని వైఎస్సార్ సీపీ గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ అన్నారు. బుధవారం పట్టణంలోని సీఆర్ రెడ్డి కల్యాణ మండపంలో వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. వాలయనందపురం వలంటీర్ సాయికిరణ్‌కు సేవావజ్ర, ఇందిరానగర్-2, నరసింగరావుపేట, బాలాజీ నగర్, సాదుపేట-2 అశోక్ నగర్ వలంటీర్లు పోలమ్మ, పఠాన్‌షాహీన్, కాటమ్మ, జబీనా, క్రాంతికుమార్‌కు సేవారత్న, మిగిలిన వారికి సేవామిత్ర అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా మేరిగ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతి లేకుండా అందించేందుకు వీలుగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వలంటరీ వ్యవస్థను ఏర్పాటు చేశారన్నారు. ఆ వ్యవస్థలోని వలంటీర్లలో కొందరు ఉన్నత చదువులు చదువిన వారు ఉన్నారని, వారికి భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్‌లు కల్పించేలా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పీ దేవసేనమ్మ, వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, కే మీరారెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్షుడు బీ శ్రీనివాసులు, నాయకులు ఎస్ నాగులు, టీ శ్రీనివాసులు, నాగరాజు, రాజేష్ ,గిరిబాబు, కృష్ణప్రసాద్‌రెడ్డి, అల్తాఫ్, విద్యాసాగర్, జేసీఎస్ పట్టణ కన్వీనర్ రాఘవరెడ్డి, బాబు తదితరులు పాల్గొన్నారు.

బర్డ్‌ఫ్లూ నివారణకు చర్యలు



మాట్లాడుతున్న నాగమణి

సైదాపురం: బర్డ్‌ఫ్లూ వైరస్ ప్రబలకుండా నివారించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ నాగమణి పేర్కొన్నారు. బుధవారం సైదాపురంలోని పశువైద్యకేంద్రంలో సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్షించారు. కోళ్ల ఫారాలున్న ప్రాంతాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. అలాగే పాలకేంద్రాలకు అనుమతులు తప్పసరిగా ఉండాలని చెప్పారు. పాల కేంద్రాల వద్ద కూడా పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబిక్స్ టీకాలు కూడా అందుబాటులో ఉంచామన్నారు. పాడిరైతులకు హెల్త్ కార్డులను కూడా అందిస్తున్నట్లు తెలిపారు. బర్డ్ ఫ్లూపై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి బీ ప్రసాద్ పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం



మాట్లాడుతున్న ఏపీఓ లక్ష్మీనారాయణ

దక్కిలి: ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఏపీఓ లక్ష్మీనారాయణ తెలిపారు. స్థానిక ఉపాధి హామీ కార్యాలయంలో బుధవారం ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలతో సమావేశం నిర్వహించారు. ఏపీఓ మాట్లాడుతూ మండలంలోని అన్ని పంచాయతీల్లో జాబ్‌కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పనులు కల్పించాలని సూచించారు. కూలీల సంఖ్య పెంచాలని ఆదేశించారు. అధికారులు నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనులను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కూలీలకు సకాలంలో వేతనం అందేలా మస్టర్లను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. అనంతరం పంచాయతీల వారీగా కూలీల సంఖ్య, చేస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో ఈసీ దామోదరరాజు, టీఏలు షఫీ, గిరి, బీఎఫ్‌టీ శివయ్య పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులపై అవగాహన



మిరపసాగును పరిశీలిస్తున్న అధికారులు

పెళ్లకూరు: మిరప, వంగ, బెండ, టమాట, నిమ్మ తదితర ఉద్యానసాగులో యాజమాన్య పద్ధతులపై ఆ శాఖ జిల్లా వనరుల ఏడీ డాక్టర్ లక్ష్మీదేవి బుధ వారం రోసనూరు గ్రామంలోని రైతులకు అవగాహన కల్పించారు. ఉద్యానసాగులో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు, సస్యరక్షణ చర్యలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఉద్యానశాఖ అధికారులు పుష్పాంజలి, ఇందుప్రియ, ప్రవీణ, శారద, రాజేష్, శ్రీరాములు, రైతులు పాల్గొన్నారు.

తక్కువ నీటి తడులతోనే వెన్నుతీత ఆలస్యం



వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

చిల్లకూరు: వరి సాగులో అవసరమైన నీటి తడులు ఇవ్వకపోవడంతోనే వెన్నుతీత ఆలస్యం అవుతుందని నెల్లూరు వ్యవసాయ శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. మండలంలోని అన్నంబాక సమీపంలో రైతులు సాగు చేస్తున్న వరి పంటను బుధవారం వ్యవసాయాధికారులతో కలసి శాస్త్రవేత్తలు పరిశీలించారు. శాస్త్రవేత్తలు మధుసూదన్‌రావు, పరమశివ, టెక్నికల్ ఏఓ చెంచురెడ్డి, చిల్లకూరు ఏఓ భవానీ పాల్గొన్నారు.

25 నుంచి కుంభాభిషేక వేడుకలు

చిల్లకూరు: మండలంలోని తూర్పుకనుపూరులో పునర్నిర్మించిన కామాక్షి సమేత మల్లికార్జునస్వామి ఆలయ కుంభాభిషేక వేడుకలు ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ నవీన్‌కుమార్ తెలిపారు. బుధవారం తూర్పుకనుపూరులో ఆయన ఆలయ కుంభాభిషేక వేడుకలకు సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ తూర్పుకనుపూరులో ముత్యాలమ్మ ఆలయానికి అనుబంధంగా ఉన్న కామాక్షి సమేత మల్లికార్జునస్వామి పురాతన ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో ఆలయాన్ని నిర్మించేందుకు ముత్యాలమ్మ ట్రస్టు బోర్డు చైర్ పర్సన్ సీ ఇంద్రసేనమ్మ కుటుంబం ముందుకు వచ్చి, సుమారు రూ.80 లక్షలు వెచ్చించి ఆలయాన్ని పునర్నిర్మించిందని చెప్పారు. ఈ నేపథ్యంలో కంచి కామకోటి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామి ఆధ్వర్యంలో ఈ నెల 25 నుంచి 29వ తేదీ వరకు మహా కుంభాభిషేకం నిర్వహించనున్నట్లు చెప్పారు.

షటిల్ క్రీడాకారులకు అభినందన



కప్పు చూపుతున్న క్రీడాకారులు

నాయుడుపేటటౌన్: ఆడుదాం ఆంధ్రా రాష్ట్రస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రన్నర్‌గా నిలిచిన నాయుడుపేట క్రీడాకారులను బుధవారం అభినందించి, సన్మానించారు. నాయుడుపేట మున్సిపాలిటీలోని బేరినేట సచివాలయానికి చెందిన సీ సాయి కుమార్, సుధీర్ రాష్ట్రస్థాయి ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా షటిల్ బాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ కనబరిచి, రన్నర్స్‌గా నిలిచారు. ఈ నేపథ్యంలో వారిని తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మీశ అభినందించి, జ్ఞాపిక అందజేశారు. అలాగే నాయుడుపేట మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్‌లు షేక్ రఫీ, వెంకట కృష్ణారెడ్డి, కమిషనర్ ఎం జనార్దన్ రెడ్డి, ఎంపీపీ కే ధనలక్ష్మి, ఎంపీడీఓ శివప్రసాద్ తదితరులు వారిని అభినందించారు.

విద్యుత్ చౌర్యం నేరం



విద్యుత్ సర్వీసు తనిఖీ చేస్తున్న అధికారులు

వెంకటగిరి రూరల్: విద్యుత్ వినియోగదారులు చౌర్యానికి పాల్పడిన వారిపై శాఖాపరమే చర్యలు తీసుకోనున్నట్లు ట్రాన్స్‌కో తిరుపతి కార్పొరేట్ కార్యాలయ విజిలెన్స్ అధికారి శ్రీనివాసబాబు హెచ్చరించారు. వెంకటగిరిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సర్వీసులను ఆయన తనిఖీ చేశారు. బొప్పాపురం, పెరివయవరం, కాంపాళెం, కుమ్మరిగుంట ప్రాంతాల్లో అక్రమ విద్యుత్ వినియోగిస్తున్న ముగ్గురిపై కేసు నమోదు చేసి, రూ. 25వేలు జరిమాన విధించారు. అధికలోడ్‌తో వినియోగిస్తున్న తొమ్మిది మందిని గుర్తించి రూ. లక్ష పదివేలు జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కార్పొరేట్ కార్యాలయ డీఈ మాధవరావు, ఏఈ జయచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూసారపరీక్షలపై అవగాహన

ఓజిలి: సేంద్రియ ఎరువుల వినియోగంపై రైతులు దృష్టి సారించాలని నెల్లూరు జిల్లా ఆత్మా పీడీ ఎస్ దొరసాని సూచించారు. మండలంలోని వాకాటి వారికండ్రిగ గ్రామంలోని ఏకలవ్యా మోడల్ గురుకుల పాఠశాలలో భూసారపరీక్షలపై విద్యార్థులకు బుధవారం అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ దిగుబడులు పొలాల్లో భూసారంపై ఆధారపడి ఉంటాయని ఆమె చెప్పారు. అలాగే మట్టి నమూనాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పీ అనుషా, కృషి విజ్ఞాన కేంద్రం అధికారి కే లక్ష్మీదేవి, ఏఓ పుష్పాంజలి, సిబ్బంది బిందుప్రియ తదితరులు పాల్గొన్నారు.